క్లుప్తంగా

జగనన్న పథకాలు దేశానికే ఆదర్శం



చామంతిపురంలో ఇంటింటి ప్రచారంలో విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వైఎస్సార్ సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక 27, 31, 32 డివిజన్లలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సంక్షేమ పథకాల అమలులో సీఎం జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. మంత్రివర్గ కూర్పు నుంచి ప్రతి నియామకంలోనూ సామాజిక న్యాయం పాటించినట్లు తెలిపారు. రాజకీయంగా, సామాజికంగా అసమానతలు తొలగించి అన్నివర్గాలకు నుంచి చేయడమే లక్ష్యంగా పని చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి పైసా నేరుగా లబ్ధిదారులకే అందేలా నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు తెలిపారు. పథకాల లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సరళామేరి, కార్పొరేటర్లు, నాయకులు ఇందు, సయ్యద్, ఆను, ఆర్టీసీ చిన్నా, కృష్ణమూర్తి, రాజేష్‌రెడ్డి, ఇమ్రాన్, మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



డాక్టరేట్ అందుకుంటున్న సుబ్రమణ్యంరెడ్డి

చిత్తూరు రూరల్: అక్షర యోగం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుబ్రమణ్యంరెడ్డికి డాక్టరేట్ లభించింది. ఆయన సేవలకు గుర్తింపుగా కామన్‌వెల్త్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. తమిళనాడులోని చెన్నైలో ఆదివారం నిర్వహించిన ప్రదానోత్సవ కార్యక్రమంలో ఉపకులపతి రామ్ ఫెమ్మిన్లో, అంతర్జాతీయ అధ్యక్షుడు వీకేఎస్ షహ చేతుల మీదుగా ఆయన డాక్టరేట్ అందుకున్నారు. 30 ఏళ్లుగా విద్యార్థులకు అందమైన చేతిరాతపై ఇస్తున్న శిక్షణ సేవలకు తాను డాక్టరేట్ అందుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైఎస్సార్ సీపీకి మద్దతివ్వండి



గుడిపాల: ఇంటింటి ప్రచారంలో నాయకులు

గుడిపాల: పేదల సంక్షేమం సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు జనార్దన్, సర్పంచ్ రజనీకాంత్ అన్నారు. ఆదివారం 197రామాపురం పంచాయతీలో వారు ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సంక్షేమ పాలన ఇలాగే అందాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుపలకాలని కోరారు. నాయకులు కృష్ణన్, శిలంబరసన్, వెంకటేష్‌రెడ్డి, కారిమేఘన్, మంజునాథ్, రాజా, మొగిలిరెడ్డి, రఘు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే ఆర్థికాభివృద్ధి



తొప్పాతిపల్లె ప్రచారంలో నాయకులు

చిత్తూరు రూరల్: సీఎం జగనన్నతోనే పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యమైందని, మళ్లీ జగనన్న గెలిస్తే మరింత మెరుగవుతుందని జెడ్పీటీసీ సభ్యుడు ఎంఎస్ బాబునాయుడు తెలిపారు. చిత్తూరు మండలం తొప్పాతిపల్లెలో ఆదివారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడపగడపకూ వెళ్లి పథకాల లబ్ధిని వివరించారు. టీడీపీ కుట్ర రాజకీయాలను, జగనన్న చేసిన మేలును బేరీజు వేసుకుని ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, మనోహర్, గిరిరెడ్డి, శేషాద్రి, మణి, పూర్ణ, కుమార్, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్, రాజేంద్ర, జయచంద్ర, భాస్కర్‌నాయుడు, సుబ్రమణ్యం, రజనీ, టి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు పూతలపట్టులో వైఎస్సార్ సీపీ ప్రచారం

పూతలపట్టు: పూతలపట్టు పంచాయతీలో సోమవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ప్రచారం చేస్తారని పార్టీ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభంజనంపై పిరికిపంద చర్య





సీఎంపై రాళ్ల దాడిని నిరసిస్తూ చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద నాయకుల ఆందోళన, విజయానందరెడ్డిని అదుపులోకి తీసుకునేందుకు పోలీసుల యత్నం



పూతలపట్టు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్

పూతలపట్టు/బంగారుపాళెం: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే చంద్రబాబునాయుడు దాడులకు తెగబడుతున్నారని వైఎస్సార్ సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఆరోపించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై జరిగిన రాళ్ల దాడిని ఖండిస్తూ ఆదివారం పూతలపట్టు, బంగారుపాళెంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి డాక్టర్ సునీల్‌కుమార్ నిరసన తెలిపారు. బంగారుపాళెంలో అంబేడ్కర్ విగ్రహం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌పై రాళ్ల దాడి చేయడం బాధాకరమన్నారు. ఈ దాడిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ హస్తం ఉందన్న అనుమానాలు ఉన్నాయని తెలిపారు. దీనిపై కేంద్ర ఎన్నికల కమిషన్ సమగ్ర దర్యాప్తు చేయించి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో దాడులకు చోటులేదని, దాడులను ప్రేరేపించే వారికి మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. పూతలపట్టు కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పెనుగొండ పరిశీలకులు బాబురెడ్డి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీపీ కుమారి, నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, మురళీకృష్ణ, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు దొరస్వామిరెడ్డి, జయచంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ మాసిలామణి, వైస్ సర్పంచ్ బాబురెడ్డి, బంగారుపాళెంల పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ దత్తాత్రేయరెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మొగిలీశ్వర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబురెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు కిషోర్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కృష్ణమూర్తి, అరుణామల్‌రెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు రఘుపతి రాజు, కామరాజు, పాలాక్షిరెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు నాగరాజ, బీసీ సెల్ అధ్యక్షుడు దొరస్వామి పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: మేమంతా సిద్ధం బస్సుయాత్రకు వస్తున్న జనాదరణను చూసి ఓర్వలేకే తెలుగుదేశం నాయకులు రాళ్లతో దాడి చేయించారని జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు జనార్దన్ తీవ్రంగా ఆరోపించారు. రాళ్ల దాడిని నిరసిస్తూ ఆదివారం మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన పచ్చ మూకలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రికి వస్తున్న జనాదారణను తట్టుకోలేక పచ్చమూకలు ఈ దాడిని చేయించారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. నాయకులు మధుసుదన్ రెడ్డి, రజినీకాంత్, మధుసుదన్‌రాయల్, రాజా, రవీంద్రారెడ్డి, యోవాన్, శిలంబరసన్, సాయికృష్ణ, మోహన్, రమేష్, విక్టర్, వెంకటేష్‌రెడ్డి, నవీన్, సాయికృష్ణ, గుండుసాయి, కుమార్, సెల్వం, శ్రీరాములు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఐరాలలో శాంతియుత ర్యాలీ

ఐరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడి పిరికిపందల చర్య అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం నాయకులతో కలిసి స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి బజారువీధి వరకు శాంతియుత నిరసన ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక చంద్రబాబు కుట్ర చేసి జగనన్నపై రాళ్లతో దాడి చేయించడం సిగ్గు చేటన్నారు. దాడులకు పాల్పడుతున్న పార్టీలపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు.

తవణంపల్లెలో..

సీఎం జగన్‌పై రాళ్ల దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి తవణంపల్లెలో నిరసన తెలిపారు. పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం నుంచి తవణంపల్లె వరకు ర్యాలీ చేపట్టారు. జెడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, గాంధీబాబు, హరికృష్ణారెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, రవిరెడ్డి, శరత్‌రెడ్డి, సాయిరెడ్డి, సుకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కుట్రతోనే రాళ్ల దాడి



మాట్లాడుతున్న శైలజా చరణ్‌రెడ్డి

తవణంపల్లె: రాజకీయ కుట్రతోనే సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాళ్ల దాడి చేశారని మహిళా శిశు సంక్షేమ శాఖ రాయలసీయ రీజనల్ చైర్‌పర్సన్ శైలజా చరణ్‌రెడ్డి తెలిపారు. ఆమె ఆదివారం ఐరాల క్రాస్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దాడులకు తావు లేదన్నారు. దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో ప్రజల వద్దకు వెళ్లి బలాబలాలు తేల్చుకోవాలని, దాడులు చేసి అంతమొందించాలని చూడడం దుర్మార్గమన్నారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షాన పోరాడుతుంటే చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కూటమి దాడులకు పాల్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.





తవణంపల్లె: సునీల్‌కుమార్, పార్టీ నాయకులు, గుడిపాల: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు





ఐరాల: ర్యాలీ చేస్తున్న నాయకులు, బంగారుపాళెం నాలుగు రోడ్ల కూడలి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

జగనన్నతోనే అన్ని వర్గాల అభ్యున్నతి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి



హాజరైన విశ్వబ్రాహ్మణ పంచ కులస్తులు

చిత్తూరు రూరల్: సీఎం జగనన్నతోనే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యపడిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరులో ఆదివారం పార్టీ డివిజన్ ఇన్‌చార్జ్ సీతాపతి ఆచారి, సంఘం అధ్యక్షుడు శరవణాచారి ఆధ్వర్యంలో విశ్వబ్రహ్మణ పంచవృత్తుల ఆత్మీయ సమావేశం జరిగింది. విజయానందరెడ్డి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పవిత్ర ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో సామాజిక సాధికారత సాధ్యమైందని తెలిపారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వస్తే చిత్తూరులో కమ్యూనిటీ భవనం నిర్మాణానికి సహకరిస్తానన్నారు. విశ్వబ్రాహ్మణలకు ఇచ్చిన ఇంటి స్థలాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. తానను ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాజకీయ నాయకుడిగా కాదు..సేవకుడిగా పనిచేస్తానని, అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. చిత్తూరును కొందరు కుట్ర రాజకీయాలతో అభివృద్ధి కాకుండా చేశారన్నారు. హెరిటేజ్ స్వార్థం కోసం విజయా డెయిరీని చంద్రబాబు మూయించారని, షుగర్ ఫ్యాక్టరీకి తాళం వేసింది కూడా చంద్రబాబేనని ఆరోపించారు. టీడీపీ నాయకుల దిగజారుడు రాజకీయంతో చీలాపల్లి సీఎంసీ అభివృద్ధి రాణిపేటలోని రత్నగిరికి మళ్లిందన్నారు. మళ్లీ జగనన్న పుణ్యమా అంటూ విజయా డెయిరీ అమూల్‌గా పురుడు పోసుకుంటోందన్నారు. సీఎం జగనన్న సహకారంతో శ్రీరంగరాజపురం మండలానికి ఐటీహబ్ తీసుకొచ్చినట్లు తెలిపారు. పవిత్ర మాట్లాడుతూ విశ్వబ్రహ్మణులంతా వైఎస్సార్‌సీపీని బలపరచాలన్నారు. సంఘ నాయకులు విజయ ఆచారి, మల్లి ఆచారి, బీజీ చంద్ర ఆచారి, నిరంజన్ ఆచారి, చంద్రశేఖర్ ఆచారి, సురేష్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో బీసీలకు ప్రాధాన్యం

- ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించండి
- పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్



మాట్లాడుతున్న డాక్టర్ సునీల్‌కుమార్

తవణంపల్లె: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే బీసీలకు అత్యున్నత స్థానం లభించిందని వైఎస్సార్ సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ తెలిపారు. ఆయన ఆదివారం కాణిపాకం రోడ్డులోని నారాయణాద్రి కల్యాణ మండపంలో జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన పూతలపట్టు నియోజకవర్గ స్థాయి బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బీసీలకు అనేక పదవులు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో కూడా ఎక్కువ మందికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. చంద్రబాబు బీసీలను వంచించారని దుయ్యబట్టారు. ఇప్పుడు కపట ప్రేమ చూపుతున్నారని, వారి ప్రలోభాలకు గురికావద్దని సూచించారు. ప్రతి ఒక కార్యకర్తా పార్టీ గెలుపు కోసం పని చేయాలన్నారు. కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమశాఖ రాయలసీయ రీజనల్ చైర్ పర్సన్, పూతలపట్టు నియోజకవర్గ పార్టీ అదనపు పరిశీలకులు శైలజారెడ్డి, పూతలపట్టు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మోహన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, మొదలి యార్ కార్పొరేషన్ చైర్మన్ బుల్లెట్ సురేష్, వైఎస్సార్‌సీపీ పెనుగొండ నియోజవర్గ పరిశీలకులు తలపులపల్లె బాబురెడ్డి, రాజారత్నం రెడ్డి, పార్టీ సంయుక్త కార్యదర్శులు గాంధీబాబు, పరమేశ్వరరెడ్డి, తవణంపల్లె, ఐరాల, పూతలపట్టు, బంగారుపాళ్యం మండలాల అధ్యక్షులు హరిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డెరెక్టర్ మొగిలీశ్వర్, ఐరాల ఎంపీపీ మోహన్, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ అమర్‌నాథ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్లప్ప, బీసీ నాయకులు కోదండ, మోహన్, సురేంద్రయాదవ్, మధుయాదవ్, జనార్దన్‌యాదవ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ బాట అనుసరణీయం



చిత్తూరు: నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి, నాయకులు

చిత్తూరు కలెక్టరేట్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ పేర్కొన్న విధంగా పేదరికాన్ని జయించేంది చదువేనని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో అధికారికంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. దర్గా సర్కిల్ అంబేడ్కర్ విగ్రహానికి కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ మణికంఠ, ఇతర అధికారులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డీఆర్‌ఓ పుల్లయ్య, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజ్యలక్ష్మి, నగరపాలక కమిషనర్ అరుణ, సంఘాల నాయకులు బాబు, రాజ్‌కుమార్, డేవిడ్, దేవరాజులు, మురగయ్య, చెంగయ్య, ధనంజయరావు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు రూరల్: జనహితం కోసం జీవితాన్ని ధారబోసిన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేడ్కర్‌కు రాష్ట్ర ప్రభుత్వం సమున్నతంగా గౌరవించిందని వైఎస్సార్‌సీపీ చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి అన్నారు. చిత్తూరు నగరంలో ఆదివారం అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. దర్గా సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అంబేడ్కర్ స్ఫూర్తితోనే పాలన సాగిస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

దళిత సంఘాల ఆధ్వర్యంలో..

పలు దళిత సంఘ నేతలు అంబేడ్కర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించారు. నగరంలోని పెద్ద దళితవాడలో పీహెచ్‌వాడ యూత్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. దర్గా సర్కిల్ వరకు ర్యాలీ చేసి విగ్రహానికి పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆటలపోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హరికృష్ణమూర్తి, రాజేంద్రన్, నాగరాజు, కృష్ణమూర్తి, మారన్, జ్యోతిబాబు పాల్గొన్నారు. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ నాయకులు ప్రభుత్వ ఆస్పత్రిలో అన్నదానం చేశారు. తరువాత అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వినా యకం, సభ్యుల అరుల్‌మణి, పరంజ్యోతి, సులోచన, మురళి, భాస్కర్, చెంగయ్య, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మండలంలో...

చిత్తూరు మండలం బంగారెడ్డిపల్లెలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని జరుపుకున్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ ఎం.ఎస్‌బాబునాయుడు, పార్టీ మండల కన్వీనర్ త్యాగరాజులు, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, సంపత్, రాబర్ట్, దిలీప్, ప్రభాకర్, జయచంద్ర, రాజేంద్ర, రఘు, గజపతి, సుబ్రమణ్యం, భాస్కర్, రాజానాయుడు, వేలుస్వామి, జాన్,కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

ఈఈ కార్యాలయంలో

చిత్తూరు ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయ ఆవరణలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈఈ పద్మనాభపిళ్లై, డీఈ శేషాద్రి, ఏఈ రాజేంద్రబాబు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గుడిపాలలో..

గుడిపాల: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ రమ్య, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పూతలపట్టులో...

పూతలపట్టు: రంగంపేట క్రాస్ వద్దనున్న అంబేడ్కర్ విగ్రహానికి దళిత, వైఎస్సార్ సీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు బాబురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రాజారత్నంరెడ్డి, ఎంపీపీ కుమారి, పార్టీ కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ దేవిక, సర్పంచ్ సంఘ అధ్యక్షులు జయచంద్రారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐరాలలో..

ఐరాల: బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు జరుపుకున్నారు. స్థానిక వారపు సంత వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బంగారుపాళెంలో..

బంగారుపాళెం: దళితజాతి మణికిరీటం బీఆర్ అంబేడ్కర్ అని వైఎస్సార్‌సీపీ పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే లలితకుమారి తెలిపారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం బంగారుపాళెం, మొగిలివెంకటగిరిలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల అంబేడ్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు. అన్నదానం చేశారు. నలగాంపల్లె, ముంగరమడుగు, తగ్గువారిపల్లె తదితర గ్రామాల్లో అంబేడ్కర్ జయంతిని జరుపుకున్నారు. పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి(పూతలపట్టు): యాదమరిలో జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ రవీంద్రబాబు, నాయకులు మనోహర్, ముస్లిం మైనారిటీ డైరెక్టర్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ సేవలు స్ఫూర్తిదాయకం

చిత్తూరు కలెక్టరేట్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సమాజానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని డీఈఓ దేవరాజు అన్నారు. ఆదివారం డీఈఓ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు సిబ్బంది, యూటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

–ప్రభుత్వ డ్రైవర్ల సంఘం కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పన్నీర్ సెల్వం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. దర్గా సర్కిల్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం గౌరవాధ్యక్షుడు షణ్ముగం, నాయకులు రోషన్, సురేష్, బాలాజీ పాల్గొన్నారు.

– జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి అగ్నిమాపక శాఖాధికారి పెద్దిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏడీఎఫ్‌ఓ కరుణాకర్, లీడింగ్ ఫైర్‌మెన్ బాబు, సిబ్బంది ఏసు తదితరులు పాల్గొన్నారు.

– ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు గంటా మోహన్, జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్‌రెడ్డి, దేవరాజులురెడ్డి, గుణశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ నాయకుడు ప్రకాష్ రెడ్డి, మండల అధ్యక్షుడు హరిరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్‌కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి, గాంధీబాబు, హరికృష్ణారెడ్డి, రమణారెడ్డి, పరమేశ్వరరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, శరత్‌రెడ్డి, రవిరెడ్డి, సాయిరెడ్డి, దూర్వాసులు రెడ్డి, మధుకుమార్, సుకేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మండల దళిత యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు.



చిత్తూరు: బంగారెడ్డిపల్లెలో..



పూతలపట్టులో..



గుడిపాల: నివాళులర్పిస్తున్న నాయకులు



చిత్తూరు: డీఈఓ కార్యాలయంలో..













అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ షణ్మోహన్, ఐరాలలో..., తవణంపల్లెలో సునీల్‌కుమార్, నాయకులు, జిల్లా అగ్నిమాపక శాఖ కార్యాలయంలో..., ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో..., యాదమరి: కేక్ కట్ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనుంజయరెడ్డి